ఆంధ్రభూమి వివిధవ్యాసావళి

ఆదివారం 7-2-1965

గడచిన రోజులు

[33]

(గతవారం తరువాయి)

జీవితంలో క్రమంగా చిన్న స్థాయి నుండి అభివృద్ధిపొంది పైకివస్తున్న కొద్దీ, గొప్పవారి ప్రవర్తనలను మరువకుండా, ఒకే స్థాయిలో ఆప్యాయత చూపేవ్యక్తులు బహు కొద్ది మంది వుంటారు. చిన్నప్పుడు పాఠశాలకు, ఆ కళాశాలకు వెళ్ళుటకు అవకాశంలేక, అవకాశం వున్నా పురోహితరీతిలోకాక, పెద్ద విద్యావంతులు కాకుండా, తరువాత జీవితంలో, తమ స్వయం కృషివల్ల, స్వన్నత స్థానాలు అధిరోహించి, సమర్థతతో నిర్వహించి, ఉన్నతులేని లోటు కనిపించకుండా, ప్రజల మన్ననలు పొందినవారు స్వాతంత్ర్యం. ఎట్టి రాజకీయ కీలక వ్యక్తులవలెనూ, తమ వ్యక్తిత్వంతో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా, మార్గదర్శకంగా పరిష్కరించే మార్గాలు కనిపెట్టగలుగుతారు. ప్రభుత్వ భారం ఎంతదయినా, కార్యక్రమాలు తమ భుజస్కంధాల మీద వేసుకొని కృంగిపోకుండా, వున్న అధికార పరివారంలో పనిచేయగల వారిని, దగ్గరకు చేర్చి, కృషిలో కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల్ని సహాయపడగా కదుపుతారు. ఎంత పెద్ద పదవినైనా త్యజించి, కుటుంబంలో, తాను రాకుమీది పీట తండ్రి వలె, ఆ అధికారంలోని మమకారానికి లోనుగాకుండా, సామాన్య ప్రజానీకంలో ఒకరుగా హాయిగా మెలగుతారు.

అట్టి వ్యక్తులలో శ్రీ కామరాజు ఒకరు. అందుచేత శ్రీ కామరాజ నాడారుగారిని అందరు ఆప్యాయతగా శ్రీ కామరాజ్ అంటారు, శ్రీ కాడేగారు అని కూడా అంటారు. కాని శ్రీ కామరాజ్ అనేదే ఎక్కువ వాడుకలో దేశవ్యాప్తంగా వుంది.

శ్రీ కామరాజ్ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు, రామనాడు జిల్లాలోని విరుద్ నగర్ వారి వస్త్రం, అక్కడ ఒక్క చిన్న యిల్లువుంది, మరి ఏ స్థిరాస్తి లేదు, వారి తల్లిగారి పేరు శివకామి అమ్మాళ్, శ్రీ కామరాజ్‌కు ఒక చెల్లెలు వుంది, శ్రీ కామరాజ్ బ్రహ్మచారి అవటంచేత జీవితం అంతా దేశానికే అంకితం చేశారు.

1919లో జలియన్ వాలాబాగ్ ఘోర కృత్యాలు జరిగిన తరువాత మహాత్మా గాంధీ 1920లో ప్రారంభించిన పుద్యమం రోజులనుండి కాంగ్రెసులోచేరి, గాంధీజీ శిష్యులుగా రాజకీయాలలో పాల్గొని, అనేకసార్లు జైలుకు వెళ్లారు. 1925, 26 సంవత్సరాలనుండి అఖిల భారత కాంగ్రెసుకమిటీ మెంబర్లుగా వున్నారు. 1930వ సంవత్సరపు సత్యాగ్రహంలో పాల్గొని రెండుసంవత్సరాల పాటు జైలుకు వెళ్లారు. అప్పుడు వారికి 26 సంవత్సరాలువుంటాయి.

1920-21 సంవత్సరాల్లో గాంధీజీ దక్షిణాది పర్యటనకు వచ్చినప్పుడు గాంధీజీతోటి, శ్రీ సత్యమూర్తిగారి తోటి ప్రథమ పరిచయం ఏర్పడింది. వారువిరుదునగర్ సందర్శించినప్పుడు వీరు చిరువయస్సులో వుండి, వలంటీరుగా గాంధీజీ దగ్గర పనిచేశారు. అప్పుడే శ్రీ సత్యమూర్తిగారు తమ వాగ్ధాటితో ప్రసంగాలతో వారిలో జాతీయభావాలను రేకెత్తించారు. వారు వీరిని ఆకర్షించారు. వారు రూఢగా కామరాజ్ అంటే ఎంతో ఆప్యాయత చూపించేవారు. శ్రీ కామరాజ్ వారి భక్తుడైనా వారి "కాన్సిలు ఎంటర్" ప్రాంగాము వీరిని చకితులను చేసింది.

1935వ సంవత్సరంలో తమిళనాడు కాంగ్రెసుకు శ్రీ సత్యమూర్తి అధ్యక్షులుగాను, శ్రీ కామరాజ్ కార్యదర్శిగా వుండేవారు, అప్పుడే వారికి శ్రీ ఆల్వార్ లాల్ లో పరిచయం ఏర్పడింది. దక్షిణాదిన వున్న రాజకీయ వేత్తలలో శ్రీ రాజగోపాలాచారితో చాలాకాలం పరిచయంవున్నా వారి మేధస్సు, ఆలోచనలు, వారికి అర్థం అయ్యేవిధానం, శ్రీ ప్రకాశం గారితోను, శ్రీ డాక్టర్ పట్టాభి గారితోను, శ్రీ సత్యమూర్తి వారితో ఎంతో సుహృద్భావంతో వుండేవారు. గాంధీజీ, పండిట్ జీ, శ్రీసత్యమూర్తి వారికిముఖ్యగురువులు. ఇందులో ప్రథమస్థానం గాంధీజీ, రెండవస్థానం, పండిట్‌జీకి, మూడవ స్థానం శ్రీ సత్యమూర్తికి యిచ్చారు.

గాంధీజీ, విశాలదృక్పథ, వినీత, మనోధైర్యం, శిక్షాస్వేచ్ఛ, దృఢ సంకల్పం కార్యదీక్ష వారిని ఆకర్షించినట్లు పండిట్ జీ రాజకీయతత్వం, సామ్యవాదం, మానవత్వం, వారిని ఎక్కువగా ఆకర్షించినవి, శ్రీ సత్యమూర్తిగారు, జాతీయ భావాలను, అతిసామాన్య భాషలలో విశదీకరిస్తూ ప్రజలను పురోగతులుగాంచిన దృశ్యాలు, వాక్చక్యం, నీరిని ఆకర్షించినయి. అలా, యీ నాయక త్రయంవారి జీవిత దృక్పథాన్ని మెరుగుపెట్టి ఆదర్శప్రాయులైనారు.

కాంగ్రెసు రాజకీయాలు ప్రారంభమయినప్పటినుండి, తమిళనాడులో, శ్రీ రాజగోపాలాచారిగారు, శ్రీ శ్రీనివాసయ్యంగారు, శ్రీ సత్యమూర్తిగారు ముఖ్యనాయకులుగా వుండేవారు. అందులో శ్రీ సత్యమూర్తిగారు శ్రీ శ్రీ నివాసయ్యంగారికిమ్యులుగా వుండేవారు. శ్రీ శ్రీనివాసయ్యంగారి అర్థబలంకూడా సత్యమూర్తిగారికి వుండేది. అయితే ఎప్పుడు శ్రీ రాజగోపాలచారిగారికి వీరికి నాయకత్వంలో పోటీగానే వుండేది. ఆ నాయకుల విభేదాలు అనుచరులలో కూడా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కనిపిస్తూనే వుండేవి.

శ్రీ శ్రీనివాసయ్యంగారు ప్రఖ్యాతులయారు, వారు మేధావంతులు

డాక్టర్ పి. తిరుమలరావు

వృత్తికలవారంటి మనుష్యు. అందుచేత కాంగ్రెసులో త్వరితగతిలో పైకివచ్చి కాంగ్రెసు అధ్యక్షులుకూడా అయినారు. "కాన్సిలు ఎంట్రీలో కూడా పాల్గొని, తరువాత వారికి మహాత్మా గాంధీకి దేశభక్తిప్రాయాలువచ్చి కాంగ్రెసు నుండి విరమించుకొని తమ వృత్తిని చూచుకుంటూ, తోచిన విధంగా జాతీయ ఉద్యమానికి తోడ్పడుతూ వుండేవారు, వారు కాంగ్రెసులోంచి విరమించటంతో, రంగంలో శ్రీ రాజగోపాలాచారిగారు, శ్రీ సత్యమూర్తిగారు యిద్దరే మిగిలారు.

శ్రీనివాసయ్యంగారు కాంగ్రెసులోంచి విరమించుకున్నా, శ్రీ శ్రీనివాసయ్యంగారి కుమారై శ్రీ మతి అంబుజమ్మాళ్ గారు కాంగ్రెసులో పనిచేస్తూనే వుండేవారు. గాంధీజీ దగ్గర ఒక గమ్మత్తు గుణం వున్నది. తండ్రి తనకు వ్యతిరేకుడైనా కుటుంబంతో మిత్రత్వంపోకుండా కూతురిని తప్పుదోవమానికి నన్నిహితంచేసుకొని, ఆ పెద్ద కుటుంబాల అండ, ఆశయాలు పోకుండా చూచేవారు.

శ్రీ శ్రీనివాసయ్యంగారిని గురించి, భాషా సుబ్బారావుగారు ఒక తమాషా సన్నివేశాన్ని వర్ణించారు. ఒకరోజున వారు, శ్రీనివాసయ్యంగారు కూర్చొని యిష్టాగోష్ఠి మాట్లాడుకుంటున్నారు. అప్పుడు యిద్దరు బ్రాహ్మణ పండితులు సంభావనకురావటం వారు చూచారు. ఆ బ్రాహ్మణులు దూరాన వుండగానే శ్రీ అయ్యంగారు అన్నారుట. సుబ్బారావ్! పొగడ్తలకు లొంగనివారుండరోయ్, నేను వాళ్ళకు ఏమీ యివ్వదలుచుకోలేదు. కాని, వాళ్ళు వచ్చినన్ను పొగుడుతారు. పొగిడితే యివ్వకతప్పదు. అని చమత్కారంగా అన్నారుట. శ్రీ అయ్యంగారు గారు, హిందూ శాస్త్రంలో పండితుడు. సంస్కృతం మొదలైన భాషలలోకూడా కోవిదులు. ఆ బ్రాహ్మణ పండితులు వస్తూనే, ఆర్యా నీకు అభినవమనుపు. హిందూ ధర్మశాస్త్ర కోవిదుడవు. సర్వవిద్యా పారంగతుడవు, అని యీ విధముగా ఆయనకున్న పాండిత్యమునంతా, తమ రూపణలలో యిమిడ్చి పొగిడేటప్పటికి, వెళ్ళిపొండి అని చెప్పుతూనే. లోపలకు వెళ్ళి వందరూపాయిలనోటు తెచ్చి బహూకరించారుట. భగవంతుడుకూడా పొగడ్తలకే లొంగుతాడు. మనంచేసే అష్టోత్తరాలు, సహస్రనామార్చనలు, మంత్రాలు, ముఖ్యంగా భగవంతుని పొగడ్తలేగా! ఇదీ మానవుడు, అందులో అధికారంలో వున్నవారు పొగడ్తలకుగాని లొంగరంటే అతిశయోక్తి యేమున్నది.

శ్రీ శ్రీనివాసయ్యంగారు 1930వుద్యమానికి పూర్వమే కాంగ్రెసు నుండి విరమించారు. తిరిగి శ్రీ సుభాష్ బాబు కాంగ్రెస్‌నుండి విడిపోయి, ఫార్వర్డు బ్లాకుపెట్టినతరువాత మళ్ళీసు వచ్చినప్పుడు, తిరుపూటు పోటింగులో ప్రప్రథమంగా అధ్యక్షపదవి వహించి రాజకీయరంగంలో ప్రవేశించారు. అంతవయసునచ్చినా, తీవ్ర రాజకీయవాదిగా తిరిగి రంగంలో పరిణేశించాలంటే వారిలోని జాతీయజ్వాల చివరదరదు ఎలా చెలుగుతూనే వుండేదో తెలుస్తుంది. తరువాత రాజకీయాలనే వారు మరచిపోయారు. కాని వారి వాగ్ధాటి, నిర్దిష్టభావాలు, మందంగా వున్న కళ్ళజోడులోంచి చూచే ఆ ఆలోచనాపూరితనయనాలు. వా మనస్సులో హత్తుకునే వున్నయి. శ్రీ అయ్యంగారు కాంగ్రెసు నుండి విరమించటంతో, రంగంలో శ్రీ రాజగోపాలాచారిగారు, శ్రీ సత్యమూర్తిగారు యిద్దరే మిగిలారు. రంగంలో లేకపోయినా, శ్రీ అయ్యంగారు గారు సత్యమూర్తిగారికి సర్వవిధాలా తోడ్పడుతూ వుండేవారని ప్రతీతి.

శ్రీ కామరాజ్ శ్రీ సత్యమూర్తి భక్తులు, 1935 సంవత్సరంలో తమిళనాడు కాంగ్రెసు కార్యదర్శిగా వున్నప్పటి నుండి, క్రమంగా, సత్యమూర్తిగారి మార్గదర్శకత్వంలో పనిచేసి, కాంగ్రెసులో అనేక పదవులు అలంకరించారు. 1942 పూర్వమంలో శ్రీ సత్యమూర్తిగారు అకస్మాత్తుగా అనారోగ్యవంతులయి, మరణించారు, వారు మరణించిన అనేక సంవత్సరాలకుకూడా వారి పేరు మరువకుండా 1955 లో "ఆవడి కాంగ్రెసు" మహాసభలో ఆ యన సందర్భంలో ఆంధ్రదేశానికి సత్యమూర్తి నగర్ అని నామకరణముచేసి, తమ గురువుల పేరు చిరస్థాయి అయ్యేటట్లు చేసి, వారి గురుతర గురుభక్తిని చాటుకున్నారు.

శ్రీ కామరాజు తమ స్వయంకృషివల్ల పైకివచ్చినవారులో ఒకరు. కాంగ్రెసులో అనేక పదవులు అలంకరించి కాంగ్రెసు అధ్యక్షులుగా ఉపకరించినంగా ఎన్నిక అయినారు, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులుగా 10,12---- సంవత్సరాలు అవిచ్ఛిన్నంగాపనిచేశారు. తరువాత మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినారు. దిగ్గజాలు చదువుకున్నవారుతప్ప ఎలా ముఖ్యమంత్రి పదవి చేయగలరు అని, విరోధి గెలిచేభావములను మరగుపరచే శాక్తిచక్యంతో ముఖ్యమంత్రి పదవి నర్వజనప్రియంగా నిర్వహించారు. రెండు పార్లు ముఖ్యమంత్రి పదవికి ఎన్నిక అయ్యారు, రెండవపదవిముఖ్యమంత్రిగా వుండగానే శ్రీ వండిట్ నెహ్రూతో సంప్రదించి "కామరాజ్ వధకాన్ని" రూపొందించారు. ఈ వధకామపారం పదవులలో వున్న ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు అంతా తమ రాజీనామాలను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి పంపుకున్నారు. ప్రభుత్వ అధికారాలను అంటి పెట్టుకు వుండాలనేమోతత్వాన్ని మార్చటానికి యిది వు నాది. కొంతమంది అగ్రనాయకులు కాంగ్రెసు సంఘం కోసం, యితర కాంగ్రెసు కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయటానికి యీపథకం వుద్దేశించబడింది.

శ్రీ కామరాజు పథకాన్ని అనుసరించి ప్రప్రథమంగా శ్రీ కామరాజ్ తమ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీ

(మిగతా 4వ పేజీలో)



నౌకాయానంలో దీపస్తంభాల పాత్ర చాలా కీలకమైనది. స్కాట్ లండ్‌లోని ఒక దీపగృహం

ముగ్ధ ప్రవర్తన

ఉలిక్కిపడి లేచి కళ్ళు తెరచింది సుశీల చూడపాగాడు. సుశీల అందకత్తె అనే ఇంకా వెలుగురాలేదు. కాకులు, చెప్పాలి.

"కావ్ కావ్" మంటూ ఒకటి, రెండు అరుస్తున్నాయి. తన పడుచుంట్టూ చేయి వేసి అమాయకంగా నిద్రించే భర్తను చూసి తృప్తిగా నవ్వింది సుశీల బయట తలుపు తట్టిన చప్పుడయింది. సుశీల తనివితీరా భర్త ముఖారవిందాన్ని చూడటంలో నిమగ్నురాలైంది.

తిరిగి అదేచప్పుడు. ఈసారి అమ్మగారో అంటూ పిలుపుకూడా వినపడింది సుశీల నిమగ్నతకు భంగం కలిగింది. ఇక లేవక తప్పదనుకుని రేగిన జుట్టూ మడతలువడ్డ చీరను సవరించుకుని వీధి తలుపు తీసింది. ఎదురుగా ఎంకి నిలబడిఉంది.

"ఏమే" పాచివనికి ఈవేళ వేగిరం వచ్చావేమే నిమగ్గా అంది సుశీల.

ఏం లేదమ్మగోరూ మా మావవట్టం పోయిండు తొంగుంటే తోగొస్తుందని లెగిసొచ్చేశాను.

సమాధానమిచ్చిన ఎంకికి అంట్లూ, చెంబులూవేసి, కాగుపాయ్యి వెలిగించి, కాలకృత్యాలను పెరవేర్చుకు నేందుకు పెరట్లోకి వెళ్ళింది సుశీల.

* * *

గోపాలకృష్ణఒక ఫయిటేటుకంపెనీలో ఏజంటుగా పనిచేస్తున్నాడు. ఈ మధ్యనే వివాహమైంది. గృహస్థాశ్రమాన్ని స్వీకరించి, సంసార మాధుర్యాలను చవి కలిగించుచున్నది. ఈ మన నాయకులు, ఎన్నికల ముందు, ఓట్లు కొఅకై కోట్లు వేసుకొని గ్రామ గ్రామము, ఇల్లు ఇల్లు తిరిగి తమ అవసరము నిర్దుకొని, ఎన్నికైన అనంతరము, నాలాంటి దౌర్భాగ్యులెవ్వరైన తన పరిస్థితులు తెల్పుటకై మంత్రిగారి భవనమునకు వెళ్ళిన దర్శనమే సుదర్శనము.

ఇక వెనుక మనవి చేసిన ముఖ్య విషయములో రాజకీయ రంగము మన ప్రజా ప్రభుత్వములో, రాజకీయ వ్యవహారములలో ప్రజల శౌర్యమున్నట్లు నాకు గోచరించదు. అట్టి కార్యమంతా పంచాయతీ నర్వంచులు, అధ్యక్షులు, మంత్రిపర్యులజే లోకము వారి వారి అభిప్రాయము ననుసరించి, శాసనములు, వన్నులు, ప్రాజెక్టులు, రోడ్లు, విశాలభవనములు మొదలగునవి తయారవడము, కనపడకుండ మాయమవడము జరుగుచున్నది. మనము స్వాతంత్ర్యసిద్ధి పొందినప్పటినుండే 1962వరకు మనలో ఎట్టి ఇక్కట్లున్నను ఆతరుల పోరులేదు. కాని, ముఖ్యముగా 1962 నవంబరునుండి, మన దేశమునకు శైనా వాడిపోటు మాటుగా జారుచున్నది. ఇందుకు మన ప్రజలు, నాయకులు ఎంతగా కృషిచేసి, మాతృదేశ రక్షా బద్ధులము కావలెనో సోదరు లందరు సలోంగినారే. ఇందుకు మన నాయకులు, రక్షణశాఖానిష్పత్తికొరకు, "రక్షణనిధి" కల్పించి, తమ్మాలమున ఎంత మంది స్వలాభము పొందుచున్నారో పర్యవేక్షణ వారేగ్రహించవలెను. ఇక దేశ రక్షణభారము ఎవరిపై నున్నదో భారతీయులకే తెలియాలి.

రెండవది పాంథికము: మన సంఘములోని వ్యక్తులు, ఒకరికి ఒకరు, పోటీపడి, ధనవ్యయముచేసి, ప్రజా ప్రతినిధులు మనిపించుకొనవాళ్ళే! గాని శాఖీ యిస్తుంటే చూడనే చూశాడు.

"కట్టుకట్టావేం మళీ!"

"గాజుముక్క గీసుకొంది"

"సెప్టిక్ అవుతే ప్రమాదం బట్టలు మార్చుకో. హాస్పిటల్‌కు పోదాం" అని హెచ్చరించి, విప్పిన బూట్లను తిరిగివేసుకున్నాడు అతను.

సుశీల గబగబ పనులు పూర్తి చేసుకునేసరికి మరో పదిహేను నిముషాలు పట్టింది.

యిల్లు శాళం వేసింది.

"మీరు ముందు నడవండి" మెల్లిగా అంది భర్తతో.

"ఫరవాలేదు. ఇద్దరం కలసివెడదాం" కాని సుశీల అతని ప్రక్కన నడవడానికి ఏ మాత్రం అంగీకరించలేదు. వాగ్వివాదం పెరిగింది. రువరువ లాడుతూ గోపాలకృష్ణ ముందర, అతనికి కొలది దూరంలో తలవంచుకుని సుశీల అనాడు అనుపత్రికి పోయివచ్చారు.

రెండ్రోజులవరకూ ఆ సంసారం మౌనంగానంజ్జల తోటి గడచింది. తదువాత రోజు మాట్లాడుకున్నారు.

* * *

పూర్తిగా వెల్లవారింది. అంతకు ముందే రెండుసార్లు వచ్చి చూచింది భర్తలేచాడేమోనని.

"లేవండి! ఏడు దాటింది' పక్కలో కూర్చుండి తట్టుమాలంది. 'ఉ'నసిగాడు గోపాలకృష్ణ నిద్రమత్తుతో. 'అబ్బ' లేవండి!' గోముగా అడిగింది సుశీల 'అబ్బబ్బబ్బ, ఏమిటేనీగోల, వెధవ కాఫీ గోల వెలుపరోజనైనా కాస్త తృప్తిగా నిద్రపోనీయవు' విసుగ్గా అన్నాడు.

'భలేవారండీ. దానికి ఒక్కరోజు తృప్తిగా నాతో మాట్లాడకుండా, విసుక్కుంటారేమండీ! కాఫీ చల్లారిపోతోంది. పైగా మీకిష్టమని ఇడ్డెన్లుచేసా. అవి చల్లారిపోతే నన్నడగవద్దు' అని లేచి వెళ్ళబోయింది.

'ఇడ్డెన్లు' అంటే గోపాలకృష్ణకు అరోప్రాణం ఒక్కసారిగా ముసుగునుండి లేచిపోబోయే సుశీల చెరగును పట్టుకున్నాడు ఆగిపోయింది. పాపమే.

పనులుపూర్తిచేసుకుని పాపిట్లో వచ్చిన గోపాలకృష్ణకు పేడపేడి ఇడ్డెన్లేటు, మంచినీళ్ళతో కనబడిన సుశీలను చూసి చిరునవ్వువినరాడు.

అవి ఆరగించసాగాడు, కాఫీపలవోకలాలు మూగించి పేపరు చదువుతున్న గోపాలకృష్ణదగ్గరకు వచ్చి 'ఏ మండీ' అనిపిలిచింది.

సంబోధనలో సాలాకుతనం, అతివినయం స్పష్టంగా కనిపించుచున్నది.

"ఎందుకండీ" పడిపించే ధోరణిలో జవాబుయిచ్చాడు అతను.

నేనేం మాట్లాడినా మీకెప్పుడూ యింతే, బంగమూతి పెట్టూఅంటిసుశీల అమె అలా బంగమూతి పెడితే ఎంతో ఇష్టం అతనికి. ఆనందంగా ఆమెను దగ్గరకు లాక్కుంటూ 'ఏం' అన్నట్టు చూశాడు. చిలిపిగా ఆమె పెదాలను తన పెదాలు కలుప ప్రయత్నిస్తూ.

అతనికి ఆ అవకాశాన్ని యివ్వకుండానే, ఈరోజు మీరు వెలవేగా, సినిమాకు వెళ్ళొద్దూ అని అంది.

'ఒకటా! మాట కలవయితే, సినిమాకు పోవాలా, మరి నేనో'

'మీరూరండి'

'అయితే ఒక షరతు'

'షరతా' ప్రశ్నార్థకంగా అంటాడామె.

'ఉ' అని సినిమాలో వాడగ్గరదే కూర్చోవాలి. 'మీరు ఎప్పుడు ఏదో ఒక అడ్డుచెబుతూరని తెల్పి నేను అడగనుగా నాదే తప్పు'.

(మిగతా 6వ పేజీలో)

"శుష్కోపన్యాసము"

అవి నేను 'విశారద' పరీక్షకు చదువు రోజులు. శ్రీమదాంధ్ర మహాభారతోపన్యాసములు; పారస్యతాలోకము, మొదలగు విమర్శాత్మకములగు గ్రంథములు పాఠ్య పుస్తకములుగా నున్నందున, వానిని వదే, వదే చదువగా నాకును, అట్టి విమర్శనాధోరణి వచ్చుచున్నట్లు గోచరించు చుండెను. నా దైనందిన కార్యక్రమానంతర విరామ సమయము విద్యాభ్యాసమునకు వినియోగించడంవల్ల, రాత్రులందు నయితము నిద్రలో పఠనము జరుగుచుండెను. ఆ పఠనము ఉపన్యాస ధోరణి.

ఒకరోజు నియతమైన సాధారణ సమయమునకు, రాత్రి భోజనము, ముగించి, కొంతసేపు చదువుకుని నిద్రాదేవి ఒడిలో తేలినాను.

అందు కొంత సమయానంతరము గాబోలు! కాస్త్యహమునకు, ఒకమిత్రుడు వచ్చి, మాటల సందర్భములో "స్వతంత్ర మనగా" అర్థమేమని ప్రశ్నించెను. అందుకు అతనికి నేనేమని సమాధానమీయవలయునో తోచలేదు. ఏల నంటురూ! ఆయనగారు, గ్రామపంచాయతీ సమితి సర్పంచు, అట్టివారికి నేనుసమాధాన మిచ్చుటకు, కొంత సేపు ఆలోచించి, చివరకు నైర్యము వెచ్చుకొని, నా ఉపన్యాసము నిట్లు ప్రారంభించినాను:

మిత్రమా!

స్వాతంత్ర్యమనగా. ప్రస్తుత, రాజకీయ, సాంఘిక, స్వాచారిక, ఆర్థిక పరిస్థితులలో ఈ రోజులలో, స్వతంత్రము, పారతంత్ర్యమునకు పర్యాయ పదము అనియే నా ఉద్దేశ్యము, ఈ పారతంత్ర్య జీవితము మనకు ఎంతో కాలమునుండి వచ్చుచున్నది. ఆంగ్లేయుల పరిపాలనకు పూర్వము, రాజుల పరిపాలనా శాసనములకు ఇద్దులమై ఉన్నాము.

ఐనను, ఆంధ్ర పౌరాణిక చక్రవర్తులైన శ్రీ కృష్ణదేవరాయల లాంటి, ఉత్తమ చక్రవర్తుల పరిపాలనలో, రాజు శాసనములు గానున్న ప్రజలకు కూడ, రాజకీయ వ్యవహారములలో జోక్యము చున్నది. ఈ మన నాయకులు, ఎన్నికల ముందు, ఓట్లు కొఅకై కోట్లు వేసుకొని గ్రామ గ్రామము, ఇల్లు ఇల్లు తిరిగి తమ అవసరము నిర్దుకొని, ఎన్నికైన అనంతరము, నాలాంటి దౌర్భాగ్యులెవ్వరైన తన పరిస్థితులు తెల్పుటకై మంత్రిగారి భవనమునకు వెళ్ళిన దర్శనమే సుదర్శనము.

ఇక వెనుక మనవి చేసిన ముఖ్య విషయములో రాజకీయ రంగము మన ప్రజా ప్రభుత్వములో, రాజకీయ వ్యవహారములలో ప్రజల శౌర్యమున్నట్లు నాకు గోచరించదు. అట్టి కార్యమంతా పంచాయతీ నర్వంచులు, అధ్యక్షులు, మంత్రిపర్యులజే లోకము వారి వారి అభిప్రాయము ననుసరించి, శాసనములు, వన్నులు, ప్రాజెక్టులు, రోడ్లు, విశాలభవనములు మొదలగునవి తయారవడము, కనపడకుండ మాయమవడము జరుగుచున్నది. మనము స్వాతంత్ర్యసిద్ధి పొందినప్పటినుండే 1962వరకు మనలో ఎట్టి ఇక్కట్లున్నను ఆతరుల పోరులేదు. కాని, ముఖ్యముగా 1962 నవంబరునుండి, మన దేశమునకు శైనా వాడిపోటు మాటుగా జారుచున్నది. ఇందుకు మన ప్రజలు, నాయకులు ఎంతగా కృషిచేసి, మాతృదేశ రక్షా బద్ధులము కావలెనో సోదరు లందరు సలోంగినారే. ఇందుకు మన నాయకులు, రక్షణశాఖానిష్పత్తికొరకు, "రక్షణనిధి" కల్పించి, తమ్మాలమున ఎంత మంది స్వలాభము పొందుచున్నారో పర్యవేక్షణ వారేగ్రహించవలెను. ఇక దేశ రక్షణభారము ఎవరిపై నున్నదో భారతీయులకే తెలియాలి.

రెండవది పాంథికము: మన సంఘములోని వ్యక్తులు, ఒకరికి ఒకరు, పోటీపడి, ధనవ్యయముచేసి, ప్రజా ప్రతినిధులు మనిపించుకొనవాళ్ళే! గాని

(మిగతా 6వ పేజీలో)

చేదు నిజం

వాతావరణం ప్రశాంతంగాఉంది. లక్ష్మి అప్పుడే ఇంటిలో అడుగు పెట్టింది. ఎందుకోగాని మనిషి భయంతో కంపించిపోతోంది అడుగులో అడుగువేసుకుంటూవచ్చి ఆకస్మాత్తుగా ఆగిపోయింది.

"ఎవరు"

వడక కుర్చీలో కూర్చున్న రామచంద్రయ్య ప్రశ్నించాడు. ఆయన కంఠంలో కరుకుదనం కనిపిస్తుంది. అసలే భయంగాఉన్న లక్ష్మి వణకు తున్న కంఠంతో

"నేనేనండీ! అనంతయ్యగారి కుమార్తెని" అని సమాధానం చెప్పింది.

"ఓ! అనంతయ్యగారి అమ్మాయివా? నీవు బి.ఏ చదువుతున్నావు కదమ్మా! రామ్మా! కూర్చో, నిల్చున్నావే" అని ఆదరంగా అడిగాడు రామచంద్రయ్య.

అనంతయ్యకు, రామచంద్రయ్యకు ముఖ పరిచయం ఉంది. అనంతయ్యకు గుండెజబ్బు చిన్నప్పటి నుంచి వుంది. పెద్ద తనం రావటం మూలాన గుండె నొప్పి తరచుగా కనిపిస్తూ ఉండేది. ఒకరోజున గుండెనొప్పి ఉధృతంగా రావటం మూలాన అనంతయ్య అపస్మారక స్థితిలో పడిపోయారు. ఏమీ తోచక లక్ష్మి భయంతో రామచంద్రయ్య గారింటికి వచ్చింది.

"కాలేజీ విషయం యేమైనా మాట్లాడానికి వచ్చావామ్మా;" ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని భంగపరుస్తూ రామచంద్రయ్య అడిగాడు.

"మావాన్నగారికిగుండెనొప్పితీవ్రంగా రావటం వలన ఏమీతోచక మీ దగ్గరకు వచ్చాను. దయచేసి మీరు ఒక సారి మా యింటికి రండి."

అని బాధతో వణుకుతున్న కంఠంతో లక్ష్మి రామచంద్రయ్యతో చెప్పింది. రామచంద్రయ్య కాకినాడలో నే లక్ష్మి చదువుతున్న కాలేజికి ప్రిన్సిపాల్ గావని చేస్తున్నారు. అనంతయ్య కూడా

కథానిక

ఆ ఊరిలోనే లాయరుగా పని చేస్తున్నాడు. అనంతయ్యకు పనుతితో వివాహమైనది. వివాహమైన మూడేళ్ళకే తన ఇంటిని పావనం చేయడానికి ఆడపిల్ల జన్మించింది.

"లక్ష్మి దేవియే మనయింట ఉదయించింద"ని ఇంటిల్లిపాది సంతోషించారు. అనంతయ్యకూడా చాలా సంతోషంతో తనకుమార్తెకి "లక్ష్మీదేవి" అని నామధేయం చేశాడు. తరువాత పదేళ్ళకుగాని మగబిడ్డవాడు జన్మించటం సంభవించలేదు. అల్లారుముద్దుగా పెరుగుతున్న లక్ష్మి కాలేజీచదువుల నందుకున్నది. లక్ష్మి చాలా అందమైంది. అందులోను తెలివిగలది. ఒకళ్ళ హృదయాన్ని వెంటనే గ్రహించగలశక్తి ఆమెలోవుంది. అనంతయ్య లాయరుగా పలుకుబడి సంపాదించాడు.

"ఏమిటమ్మా! అనంతయ్యకు గుండెనొప్పి తీవ్రంగా ఉంచా!"

ఆందోళనగా అడిగాడు రామచంద్రయ్య.

రామచంద్రయ్య, లక్ష్మి ఇద్దరూ కలిసి అనంతయ్యగారియింటికి వెళ్ళారు. అప్పటికే అపస్మారకస్థితిలో నుండి తేరుకున్న అనంతయ్య, రామచంద్రయ్యను చూసి.

"నమస్కారం' రామచంద్రయ్య గారూ! లోపలికి దయచేయండి."

అంటూ గౌరవంగా అనంతయ్య, రామచంద్రయ్యను ఆహ్వానించాడు.

"రామచంద్రయ్యగారూ! నాకుగుండెనొప్పి తరచుగా వస్తూఉంటుంది. నేను ఇక్కడిడాక్టర్లకు చూపించాను. వారు పెద్దడాక్టర్లకు చూపించడం మంచిదని సూచించారు." అని రామచంద్రయ్యకు సంగతంతా విశదంగా చెప్పాడు అనంతయ.

"అనంతయ్యగారూ! మీకే మాత్రం లేచి వెళ్ళిపోయింది. ఆమె దృష్టి సినిమామీదనే లగ్నమైవుంది. భర్త చెప్పినట్లు అతనికి చెరువలో కూర్చుని రామా అంటే, అంత లక్ష్యగాని ఆ పల్లెటూరులో తెలివిగల్గిన వారు తననుచూసి గేలిచేస్తారేమోనభయం. సినిమా మంచి పేర్దామని అనుకుంటి కాపేపు. కాని సినిమా చాలా బాగున్నదని మన యింటివారికోరలు చెప్పినప్పుడు నా దృష్టి అటువైపే కేంద్రీకరిస్తోంది. ఆమె చెప్పినప్పటినుండి ఎలాగైనా వెళ్ళాలనుకుంది.

ఆమె మనస్సు మనస్సులోలేదు. ఒకనిర్ణయానికి వచ్చింది సుశీల జాబితో పేపరు చదువుతున్న తన భర్తదగ్గరకు వెళ్ళి పొడిగా దగ్గింది. తన

(మిగతా 4వ పేజీలో)

కోపల్లె

శ్యామసుందరమూర్తి

"నాన్నగారూ! నా పెళ్ళికి మీ తొందర లేదండీ ముందుమీ గుండెనొప్పి నయమవటమే నాక్కావలసింది. రేపు విశాఖపట్నం వెళ్ళటానికి మీరు సిద్ధంగా ఉండాలి. రామచంద్రయ్య గారు కూడా తన కుమారుని పరిచయం చేస్తూ నాతో ఉత్తరం వ్రాసిచ్చారు. మీకు అక్కడ పూర్తిగా నయమవుతుందనే ఆశవాకుంది."

అని లక్ష్మి తనమనస్సులోని ఆవేదనను వ్యక్తపరస్తూ తన తండ్రికి చెప్పింది. ఎన్నడు తన కూమరి మాట తీసివేయలేని అనంతయ్య విశాఖపట్నం బయల్దేరటానికి అంగీకరించాడు. తండ్రి అంగీకారాన్ని తీసుకొని లక్ష్మి ప్రయాణంకోసం పనిలో నిమగ్నురాలైయుంది.

* * *

రఘుకు ఉత్తరం వచ్చింది. అదితనకు తండ్రి వ్రాసిన లేఖ.

"అనంతయ్య వా స్నేహితుడు అతను గుండెజబ్బుతో బాధపడుతున్నాడు. అనంతయ్య వాళ్ళ కుమార్తె లక్ష్మి పరీక్ష నిమిత్తమై రేపు ఎక్స్‌ప్రెస్ సెకండ్ క్లాసులో బయల్దేరి వస్తున్నారు వాళ్ళను జాగ్రత్తగా చూడు.

అని రామచంద్రయ్య తన కుమారునికి జాబు వ్రాశాడు.

త్వరగా స్టేషన్‌కు వెళ్ళటానికి టాయిలెట్ అవుతున్నాడు రఘు. ఒక అరగంట ముందుగానే స్టేషనును చేరుకున్నాడు రఘు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రైలు స్టేషనుకు వచ్చి ఆగింది. రఘు రైలు ఇంజను మొదలు వెదకటం మొద

ఈవారం గ్రహబలం

7-2-1965 మొదలు 13-2-1965 వరకు

రచయిత:- శ్రీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్ హైదరాబాదు-20.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఈ వారపు ప్రథమార్థ భాగంలో ఆర్థిక విషయము ద్వితీయార్థ భాగంలో సౌఖ్య విలాసాల నోనంధనం వ్యయము సూచింపబడుతున్నాయి. ఈ వారంలో తూర్పునుండి గాని, ఆగ్నేయ దిక్కు నుండి గాని మీకేవైనా శుభవార్తలందగలవు. పారమార్థిక, కళారంగాలలో మీరు చేసే కృషి ముందుముందు మీకు గొప్ప పేరు ప్రఖ్యాతులను సంపాదించిపెట్టేదిగా ఉంటుంది. ఈ వారంమంత మీరు సమాజంలోని ఉన్నతమైన వ్యక్తులతో కలసి మెలసి తిరుగుతుండటం వారి యొక్క అదనాభిమానాలకు పాత్రులు కావటం జరగగలదు. వృత్తి వ్యాపార, ఉద్యోగముల పరిస్థితి చాలా ఉత్సాహజనకంగా ఉంటుంది. కుటుంబ విషయాలలో మీరుతగినవనంత సంతృప్తి తప్పక లభించగలదు. బంధుమిత్రులతో కలసి వినోదంగా కాలక్షేపం చేయగలుగుతారు. కోర్టు విషయాలు స్పెక్యులేషన్ విజయాన్నే సూచించగలవు.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి,మృగశిర 1 2,)

మీకు వళంశాని విషయాలలోనం అనవసరంగా వ్యయపడే కాలాన్ని వృథా చేయకండి, మీ బంధుమిత్రులతో మీ కుటుంబమందలి వ్యక్తులతోనూ సామరస్యంతో మెలగుతూ సాధ్యమైనంత ఆనందాన్ని అనుభవించటానికి ప్రయత్నించండి. ఆర్థిక విషయాలలో మీకీ వారం తగినంత సంతృప్తినీయలేక పోవచ్చును. మీరు ఏ ముఖ్య విషయాలు తలపెట్టినా ఈ వారమధ్య భాగం మాత్రమే మీకు అనుకూల ఫలితాలను యివ్వగలదు: మీరు చేసే ప్రయత్నాలలో మొదట ఆటంకాలు కలిగినా, అధైర్యం కలిగినా బాధపడవద్దు. ఆరోగ్య విషయంలో కూడా మీరు తగిన జాగ్రత్త తీసుకోవలసియే ఉంటుంది. ఏదో రీతిగా తప్పనిసరి ఖర్చులు చేయవలసి ఉండటము జానిపల్ల కొలది యున్నందులు కల్గుటకు జరగవచ్చు. ఏ విషయంలోనూ తొందరపడటం మంచిది కాదు. అత్మ స్థైర్యాన్ని అలవరచుకొని అనుకూలమైన సమయంకోసం వేచి యుండటమే శ్రేయోదాయకం.

మిథునం

(మృగశిర, 3,4,ఆర్ద్ర,పునర్వసు 1,2,3)

సాధారణంగా మీ కుటుంబ పరిస్థితి మీకు సర్వవిధాలా సంతృప్తినీయకలదిగానే ఉంటుంది. కాని మీ పిల్లల ఆరోగ్యంలో కొంత లోపం కలిగేసూచనలు కనబడుతున్నాయి. మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ మొదట్లో కొంత వ్యతిరేకత కనుపించినా బాధపడి నిరుత్సాహపడవలసిన అవసరం లేదు. ఏ విషయంలోనూ మీకు అపజయం కలుగదని దృఢంగా నమ్మండి మొదటి మూడు రోజులలోనూ, వారాంతంలోనూ మీ మనస్సుకు సంతోషాన్ని చేకూర్చే సంఘటనలు ఎదురుకాగలవు. మీ వృత్తి వ్యాపారాలు త్వరితగతిని పురోగమిస్తుంటాయనటంలో సందేహం లేదు. కోర్టువిషయాలలోనూ స్పెక్యులేషన్‌లోనూ విజయమే లభించగలదు. ఉద్యోగాలలో ఉన్నవారు మాత్రం తమ ఉన్నతాధికారులతో వంకరిదించునప్పుడు జాగ్రత్త వహించి యుండాలి. మీ బంధుమిత్రులు మీకు అన్ని విధాలా చేదోడువాదోడుగా ఉంటారు.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

చాలా ఎక్కువ మొత్తంలో ధనం సంపాదించాలని ఆరాటపడటం ఈ వారంలో శుభదాయకం కాదు. స్పెక్యులేషన్‌కు చాలా దూరంగా ఉండటమే మంచిది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో సాధారణంగా ఎట్టి ఆటంకాలూ కలగవు. కొన్నికొన్ని వ్యతిరేక శక్తులను ఎదుర్కొనవలసివచ్చినా తప్పక విజయం మీదే అవుతుంది. ఈ వారంలో ఎక్కువ భాగం మీకు అన్ని విధాలా సంతృప్తినిచ్చేదిగానే ఉంటుంది. మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండా, యంత్ర పరికరాల నుండి శరీరానికి హాని కలుగకుండా జాగ్రత్త పడటం అవసరం మీ మాటలలోనూ చేతలలోనూ తగినంతసేర్పరితనం వ్యవహరిస్తే తప్ప మీ కుటుంబ వాతావరణం మీకు సంతృప్తికరీయంజాలదు. సహృదయంతో వ్యవహరిస్తూ మీ బంధుమిత్రులకు సహాయపడటం కూడా అవసరమే అవుతుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీ స్వగ్రామంలో గాని, మీ బంధుమిత్రుల యింట్లలోగాని ఏవైనా శుభకార్యాలు జరగటమూ, వాటిలో మీరు ఉత్సాహంతో పాల్గొని ఆనందించటమూ జరుగగలదు. ఈవారపు మొదటి సగభాగంలో ఏవో అడనవు బాధ్యతలు నిర్వహించవలసి యుండటం చేత మీకు విశ్రాంతి తక్కువగా ఉంటుంది. అది కొంచెం కారణంగా మీ శరీరభాగాలలో కొంత పీడ్యిమాలూ కలగవచ్చు. కాని దానివల్ల పనికార్యక్రమాలలోను లోపం జరుగదు. ద్వితీయార్థభాగంలో మీరు అన్నివిధాలా సంతోషకరమైన వాతావరణాన్ని సృష్టించి యేయనలుగుతుంది. కొంత అనుకూలమైనదానా మీరు ఆశించినడబ్బు మీచేతికి అందుకోగలుగుతుంది. మీ వృత్తి వ్యాపారాలలో కొంత ఆటంకాలు సూచింపబడుతున్నా మీరేవిధమైన అపజయం కాని, అర్థిక నష్టం గాని కలుగకపోవు. ఉద్యోగాలలో నున్నవారికి తమ ఉన్నతాధికారులనుండి తగినంత ఆదరణ లభించకపోవచ్చును.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1. 2)

మీరు ఈవారంలో ఆకస్మికంగా ఆర్థిక యిబ్బందికి గురికావలసి వచ్చినా మీ కార్యక్రమాలలో మాత్రం విఘ్నం కలుగదు. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలు యథాధారణిని సాగిపోతూ నే ఉంటాయి. కోర్టు విషయాలలోను స్పెక్యులేషన్‌లో విజయం కలుగకపోయినా, మీరు యితరులతో సంప్రదించినప్పుడు చాలా జాగరూకులై మెలగటమే అవసరం అవుతుంది. అక్కడక్కడప్పుడుమిమ్మల్ని గురించి కొందరు చెడుగా విమర్శించటం మీ చెవిన పడవచ్చును. అయినా వినీ వినట్టుగానే తప్పించుకొని తొలగిపోవటం శుభకరం. మీ కుటుంబమందలి వ్యక్తుల మధ్య ఏవో శాశ్వతమైన భేదాభిప్రాయాలుకలిగి మీ మనస్సుకు బాధకలిగించవచ్చును. కాని మీ బంధుమిత్రులు, మీ పిల్లలు మీకు ఉత్సాహాన్ని, ఆనందాన్ని అందజేయగలుగుతారు.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

ఆర్థిక విషయాలను గురించి మీకీ వారంలో వివిధమైన మనశ్చింతయుండదు. మొదటి సగభాగంలో అనేక రీతులుగా మీకు ఆర్థికలాభం కలిగే వీలున్నది మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు మీకు మంచి గౌరవాదరాలను సంపాదించి పెట్టగలుగుతాయి. కోర్టు విషయాలలోనూ స్పెక్యులేషన్‌లోనూ అకూలత ఫలితాలే సూచింపబడుతున్నాయి. మీరేవైనా ప్రత్యేకమైన కార్యక్రమాలను తలపెట్టినట్లయితే వాటిని ఈ వారపు ప్రథమార్థ భాగంలోనే అమలువరచటం మంచిది. మిగిలిన రోజులలో కూడా మీకు విజయమే సూచింపబడుతున్నాకొలది ఆటంకాలను ఎదుర్కొనవలసి యుండవచ్చును. మీ కుటుంబ వాతావరణం మీకు గొప్ప ఆనందాన్ని పరిసాదించగలదిగా ఉంటుంది. మీకు మీ వాక్చాతుర్యంతో మీ చుట్టు పట్ల వారిని ఎంతగానో నవ్వించగలుగుతారు.

వృశ్చికం

(విశాఖ 4, అనురాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో ఎక్కువభాగం మీకు సంతృప్తికరమైన వాతావరణాన్నే ఏర్పాటు చేస్తుంది. అయినా మీరు తలపెట్టిన కార్యకలాపాలలో గొప్ప విజయం మాత్రం సాధింపబడక పోవచ్చునూ మీ బంధువులూ, మిత్రులూ, మీకు ఎన్నో విధాల తోడ్పడగలుగుతారు. ఎవో సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ మీరీవారం హాయిగానే గడపివేయగలుగుతారు. ఏవో అదనపు ఖర్చులు వలసని తలంపుగా ఎదురుకావటంచేత మీరీవారంలో డబ్బు నిలువచేసుకోనే పొదుపుకాశం ఉండకపోవచ్చును. మీవృత్తి వ్యాపార,ఉద్యోగాలు విజయవంతంగానే సాగిపోగలవు. కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ అనుకూలత ఏర్పడగలదు. మీ ఆరోగ్య విషయంలో మాత్రం కొంత జాగ్రత్త వహించాల్సియుండాలి. మీ బంధుమిత్రులు మీకు అన్ని విధాలా చేదోడువాదోడుగా ఉంటారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీ ప్రయత్నాలకు కొన్ని ఆటంకాలు కలిగినా నిరుత్సాహ పడవలసిన అవసరం లేదు. ద్వితీయార్థభాగం మీకు సర్వవిధాలా విజయాన్ని సాధించిపెట్టగలదు. మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా ఉంటూ మీకు అన్నివిధాలా ఆనందాన్ని అందించగలుగుతుంది. ఆర్థిక విషయంలో కొంత యిబ్బంది తప్పక పోవచ్చును. అయినా ఏ కార్యక్రమాలు నిలిచిపోవని మాత్రం దృఢంగా నమ్మండి వారాంతంలో మీకు ఆర్థిక విజయం సూచింపబడుతోంది. అవసరానికి తగ్గట్టుగా మీ పరిచయస్థుల నుండి గాని, స్నేహితులనుండి గాని డబ్బు అప్పుగా తీసుకోనవలసి వచ్చినా దానిని వెంటనే తిరిగివేయగలుగుతారు. మీ ప్రయత్నాలన్నింటిలోనూ మీ కుటుంబ వర్గమూ, మీ బంధుమిత్రులూ సహకరించగలరు. మీ మాటలచాతుర్యంతో మీ చుట్టుపట్ల వాతావరణాన్ని ఆనందభరితం చేయగలరు.

మకరం

(ఉత్తరాషాఢ2,3,4, శ్రవణం,ధనిష్ఠ1, 2)

ధనాదాయం బాగానేవున్నా అంతకు మించిన ఖర్చులు ఎదురుచూస్తూఉండటం వల్ల మీరు ఈవారంలో డబ్బు నిలువ చేసుకోలేకపోతారు. ఈ కారణం చేత మీ మనస్సుకు కొంత అసంతృప్తి కలుగవచ్చును. మీకుటుంబ వ్యక్తుల ఆరోగ్యం బాగుగా లోపించే సూచనలు కనబడుతున్నాయి. అయినా మీ కార్యకలాపాలలో ఏవిధమైన ఆటంకాలూ కలుగవు మీరు చేసే అన్ని ప్రయత్నాలలోనూ మీ బంధుమిత్రులు తమ సహాయసహకారాలను అందించగలుగుతారు. వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో చెప్పుకోదగినంత మార్పేమీ ఉండదు. స్పెక్యులేషన్ లాభదాయకం కాకపోవచ్చు. వారమధ్యంలో మీ ఆరోగ్యం కూడా కొంత దిగా లోపించేటట్లున్నది. అందుచేత తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవటం శుభదాయకం. వారాంతంలో మీకేవైనా శుభవార్తలందవచ్చును.

కుంభం

ధనిష్ఠ 3,4శతభిషం,పూర్వాభాద్ర1,2,3

మీ కుటుంబ విషయాలలో సామాన్యమైన సంతృప్తి మాత్రమే లభిస్తుంది. తరచుగా బంధువులతో అభిప్రాయం చటంగానాని శరీరాంగాలలో బాధకల్గడం కానీ తప్పక పోవచ్చును. ఈ వారంలో ఏ కొత్త ప్రయత్నాలూ చేయటం శుభదాయకం కాజాలదు. మీరేమి మాట్లాడినా, పనిని చేసినా వాటిలో తప్పులు పట్టాలని ప్రయత్నించే వారు ఎక్కువ మంది ఉండవచ్చును. తగిన వ్యావహారిక దృష్టి ఆత్మస్థైర్యమూ అలవరచుకున్నట్లయితే మీకు కలిగే యిబ్బందులు మీరేమీ బాధను కల్గించజాలవు. మీ వృత్తి వ్యాపారాలలో ఏవో కొత్తకొత్త సమస్యలు ఎదురయ్యే వీలున్నది. ఉద్యోగాలలో నున్నవారు తమ ఉన్నతాధికారులవల్ల మాట రాకుండామెలకువగా వ్యవహరించాలి. అధికధన వ్యయం పప్పక పోవటమూ ఆశించిన డబ్బు సరిగా సమయానికి చేతికి అందక పోవటమూ జరగవచ్చు.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర రేవతి)

మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితగతినిపురోగమిస్తుంటాయనటంలో సందేహం లేదు. కోర్టు విషయాలు స్పెక్యులేషన్ అనుకూల ఫలితాలను యివ్వగలవు. ఈ వారమంతా ఏదో రీతిగా చేతికిడబ్బు అందుతూనేఉంటుంది. మీ కుటుంబమందలి వ్యక్తులూ, మీబంధుమిత్రులూ మీయదల తగు గౌరవాభిమానాలతో వ్యవహరిస్తు మీ మనస్సుకు ఆనందాన్ని అందించ గలుగుతారు. మీరు చేసే ప్రయత్నాలన్నీ వారమధ్య భాగంలో విజయవంతం కాగలవు. మొదటి రెండు రోజులలోనూ వారాంతంలోనూ మీరు శ్రమించి పనిచేయవలసి ఉంటుంది. విశేషమైన ప్రయోజనమేదీ లేకుండా ఏదైనా ప్రయాణం చేయటం కూడా జరుగవచ్చును. ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

మీ ప్రశ్నకు జవాబు

1. టి. వద్దారావు, సికింద్రాబాదు:- ఉద్యోగమునకు "మే" నెల అనుకూలము. పెట్టు డిపార్టుమెంటు కావచ్చును.
2. కె. రాజయ్య, మహబూబాబాదు:- ఉత్తీర్ణులు మాత్రం కాగలరు.
3. కె. మోహనరావు, వత్తికొండ:- 1966 అన్నింటికీ శుభము.
4. డి.బలరామకృష్ణ, హైదరాబాదు:- మీ ప్రేమ వివాహము ఈ సంవత్సరాంతంలోగా జరుగును.
5. టు. కుటుంబరావు, కొత్తగూడెం:- జూన్, జూలైలలో.
6. ఆర్. వెంకటస్వామి, హైదరాబాద్:- మగ సంతానమే సుమారు డిసెంబరులో.
7. జి.ఇందుశేఖరశర్మ,కొత్తగూడెం:- సుమారు ఒక సంవత్సరంలో.
8. ఆర్. నారాయణ, హైదరాబాదు:- వ్యాపారమే లాభదాయకం.
9. వర్ల సెంచిరెడ్డి, పాలెం:- మీ 26వ సంవత్సరంలో.
10. వి. శ్రీశైలం, హైదరాబాదు:- నమ్మరములేదు.
11. సి. సుధాకరరావు, పాలెం:- సందేహము.
12. శంకరన్. హైదరాబాదు 1966లో
13. శరణ ఎలిజబెత్, హైదరాబాదు:- 1966లో.
14. సి. సత్తయ్యగౌడు,హైదరాబాద్ ఉన్నతి కొలది ఆలస్యంగా
15. ఉమాకాంత్. హైదరాబాదు:- ఒక సంవత్సరం వేచి వుండాలి.
16. ఎ ఆర్. సత్యనారాయణ.సికింద్రాబాదు:- సందేహము.
17. జే. ప్రేమశాంత్, హైదరాబాదు:- ఆగస్టులో.
18. ఎ.వి.వి. నరసింగరావు. హైదరాబాదు:- 1966 లో శ్రీ సంతానం.
19. ఎ. అమ్మాజీ. హైదరాబాదు:- కలుగును 1968 లో.
20. కె. శారద. రామాయంపేట:- ఎమ్. బి. బి. ఎస్. చదవగలరు.
21. ఎన్.కమలాబాయి, హైదరాబాదు ఉన్నతి. ఈసంవత్సరం అఖరులోగా.
22. డి. కనకమ్మ, కొత్తగూడెం:— సుమారు మూడు సంవత్సరములు పట్టును.
23. ఎస్. బాల్‌లక్ష్మి, శర్మపురం:— ఒక కుమారుడు. ఒక కుమార్తె.
24. కె. వెంకట్రామయ్య, నర్సాపూర్ చాలా కష్టంమీద లభించును.
25. టి.వి. రామమూర్తి, బల్లారి :— ఏమీ పర్వాలేదు. కొలదికాలంలోనే మీ దాంపత్యం సుఖవంతమౌతుంది.
26. నరశింహారెడ్డి. హైదరాబాదు:— మీ మొదటి ప్రశ్నకే.
27. గోళ్ళ మార్కండేయ. అనంతపురం:— సుఖశాంతులుండును.
28. శ్రీ కూర్మం ఉపేంద్రవాధ్. మాచేరు:— ఆగస్టులో
29. బి. అంజేశ్వర్. రకింకగర్:- వెంకటేశలలో.
30. వి. వెం. కృ. మో. రావు ముత్యాలంపాడు:— సందేహము.

కూపను

పేరు	....	....	....	....
జన్మనక్షత్రము, సమయము, తేదీ	....	....	....	....
ప్రశ్న వ్రాయుచున్న సమయము, తేదీ	....	....	....	....
ప్రస్తుతపు వృత్తి, మరియు చిరునామా	....	....	....	....
ప్రశ్న	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్నయెడల దీనితో ఒతపరచండి)

గమనిక: మహాన్లు ఇన్‌స్టిట్యూట్ కార్యాలయానికి నేరుగా పంపు ప్రార్థన.

సరజెవ్‌లోని అలీ పాషా మసీదు

సుప్తావాహన శాస్త్ర విజ్ఞానం

సుప్తావాహన అతిపురాతనమైనవిద్య. ఒక మనిషితో మీరు విముగుపెట్టించే గొంతుకతో మాటాడినా, వాడి దృష్టి ఒక విషయం మీద కేంద్రీకరించినా వాడికి నిద్ర అవహిస్తుందని ప్రాచీన గ్రీకులు, ఈజిప్షియన్లు, తదితరులు కనిపెట్టారు; అయితే అదివహజమైన నిద్రకాదు. మేధడులోని యితర భాగాలు జాగృతంగానే వుంటాయి. కాబట్టి సుప్తావాహన సమయంలో (హిప్నాసిస్) మనిషి తనపై నిద్రావహింపజేసే వానితోమాట్లాడగలుగుతాడు; వాడు ఆ మనిషికి ఆదేశాలిచ్చి, అతడిపై ప్రభావం చూపగలుగుతాడు. ప్రాచీన కాలంనుండీ ఇంద్రజాలికులు యీ విద్యను ప్రదర్శిస్తూనే వున్నారు.

అయితే సుప్తావాహన (హిప్నాసిస్)లో అసహజమైన విశేషమేమీలేదు. నిద్రను అవహింపజేసే వాడికి ప్రత్యేకమైన శక్తులుండ నవసరంలేదు. మానవ శరీరం సహజంగా పొందే మార్పే అది. జంతువులలో కొన్ని ఆత్మరక్షణకు స్వయంగా సుప్తావాహనకు లోనవుతూ వుంటాయి. ఆరచేతిలో నల్లిని వుంచితే అది చచ్చిపోయినట్టు పడివుంటుంది. అది ఒక విధమైన నిద్రావాహన స్థితి, కొన్ని రకాల పెద్ద జంతువులలో కూడా యిలాంటి నిద్రావాహనస్థితికనిపిస్తుంది ఉదాహరణకు కోడిపెట్టలను యీ స్థితికి గురి చేయడం సులభం. వాటిని ఒక చేబులుమీద రెండుకాళ్లూపట్టి పైకెత్తి పట్టుకొని వాటి ముక్కువద్దనుండి సుద్ద ముక్కతో ఒక సరళ రేఖ గీయండి. కొంతసేపయాక చాల కోడిపెట్ట అకు నిద్ర అవహిస్తుంది. దానిని ఎటుకదిపినా ఏంచేసినా అత్మరక్షణకు ప్రయత్నించదు.

ఈ నాడు ఇంద్రజాలికులే కాకుండా డాక్టర్లూ, శాస్త్రవేత్తలూకూడా రోగులకు చికిత్స చేయడానికి హిప్నాసిస్‌ను వుపయోగించగలుగుతున్నారు. ఉదాహరణకు ప్రాగ్ ఆస్పత్రులలోనూ, వైద్య విద్యాలయాలలోనూ శాస్త్రీయ పద్ధతి వైద్యులు హిప్నాసిస్‌ను పరిశోధనలకూ, చికిత్సలకూ విని యోగిస్తున్నారు.

అయితే సుప్తావాహనతో వైద్యులు వ్యాధికి ఎలా చికిత్స చేస్తున్నారు, సుప్తావాహనతో ఎలాంటి వ్యాధులను నయం చేయవచ్చును?

హిప్నాసిస్‌ను గురించిన వైజ్ఞానిక పరిశోధనలకు పోలియట్ శాస్త్రవేత్త ఐ. పి. పావ్‌లోవ్ గొప్ప దోహదం చేశారు. ఈ విధమైన నిద్రకు గల మానసిక శాస్త్ర ప్రాప్తిపద్ధతిని ఆయనే మొట్టమొదట నిశ్చయీకరించారు. పాలుబల్నినింటలోకి ఉన్నతమైన మానవుని మానసిక చైతన్యం, నిద్రా వాహన సమయంలో కొంత భాగం మాత్రమే విశ్రాంతి తీసుకుంటుందని ఆయన తెలియ జేశారు. మెదడులో జాగృతమై వున్న భాగం బయట మండి వచ్చే సూచనలను గ్రహించగలుగుతుంది. కాబట్టి నిద్రను అవహింప జేసేవాడు కొన్నిఆదేశాలతోనూ మాటలతోనూ అవతలి వానిపై తన ప్రభావం చూపి నిద్రకుగురిచేయగలడు. ఉదాహరణకు, పొగ త్రాగడం దురలవాటని అతడు అవతలి మనిషికి సూచిస్తాడు. నిద్ర నుండి లేచిన మనిషికి సిగరెట్టు రుచి పూచుగా పుంటుందని పిస్తుంది. ఈ విధంగా హిప్నాసిస్ ద్వారా అనేక నాడీ వ్యాధులనూ మానసిక వ్యాధులనూ నయం చేయవచ్చును. దురలవాట్లను పోగొట్ట వచ్చును.

దీని వల్ల తాగుడు, పొగ త్రాగడం వంటి దురలవాట్లను మాన్పించడంలోనూ, కొన్ని రకాల చర్మ వ్యాధులనూ, ఉలిపిరికాయలనూ పోగొట్టడంలోనూ వైద్యులు చాలశృష్యులయారు. ఇన్ సోమ్నియా (నిద్ర పట్టకపోవడం) అనే వ్యాధిని పోగొట్టి రోగికి బాగా నిద్రపట్టేటట్లు చేయడంలో హిప్నాసిస్ బాగా పని చేస్తుంది. నిద్రపట్టని రోగికి నిద్రమాత్రలు ఎక్కువగా యిస్తే అది శరీరంలో ఒక విధమైన విష పదార్థం ఏర్పడడానికి దారితీసి వాడి వ్యవస్థకు హాని కలిగిస్తుంది. కాని హిప్నాసిస్‌వల్ల శరీరానికి పలాంటి హాని జరగదు. అయితేహిప్నాసిస్ ఆనేదినకల వ్యాధులనూ పరమౌషధం కాదు. ఎలాంటి సందర్భంలో ఎప్పుడు దానిని వుపయోగించాలో డాక్టర్ నిర్ణయించాలి.

మనిషి మానసికంగా ఆరోగ్యవంతుడైతే అతనిని హిప్నాసిస్ ద్వారా నిద్రపుచ్చడం ఏమంత కష్టంకాదు. మానసిక వ్యాధులతో బాధపడే వారికి ఏకాగ్రత వుండదు. అలాంటి వారిని హిప్నాసిస్‌కు గురిచేయడం సాధ్యంకాదు.అంతే కాకుండా రోగి స్వభావాన్ని బట్టి కూడా కొంత ఆధారపడి వుంటుంది. ఒకడిని నిద్ర పుచ్చాలంటే కొందరి విషయంలో చెప్పిన మాటలే చాలసేపు పదే పదే చెప్పవలసి వుంటుంది. కొందరి విషయంలో డాక్టర్ రోగిని ఒక వస్తువుపై కొంతసేపు దృష్టిని కేంద్రీకరించుమని చెబితే చాలు. కేవు రిక్కాన్గులు విసిరించడం ద్వారాకూడా, చెవిభోను సంభాషణల ద్వారాకూడా డాక్టర్లు రోగులను నిద్రపుచ్చ గలిగారు.

ఈ విధంగా హిప్నాసిస్ వ్యాధులను నయం చేయగలిగి, మూడు ప్రత్యేకమైన వుద్దేశాలతో డాక్టర్లకు ముఖ్యసాధనమైంది.

చేదు నిజం

(శివ పేజీ తరువాయి)

పోయింది.

డాక్టర్ విజయశేఖర్‌గారిని వెంట పెట్టుకొని రఘు రాజేంద్ర ప్రసాదు వార్డులోకి ప్రవేశించాడు. విజయశేఖర్ గుండెనొప్పి తగ్గించటంలో అరితేరిన వాడు. ఆయన ఆ అమవత్రిలో చేరు పొందిన డాక్టరు.

"నిరేనండి అనంతయ్యగారు!"

అని అనంతయ్యని, డాక్టర్ శేఖర్‌కి పరిచయం చేశాడు. లక్ష్మికూడా లేచి నిలబడి వినయ విధేయతలతో అయనకు నమస్కారం చేసింది. డాక్టర్ శేఖర్ అనంతయ్యను పరీక్షచేస్తూ.

"ఏమండీ! అనంతయ్యగారూ! మీకు గుండెనొప్పి ఎప్పటినుండి ఉందో చెప్పగలరా?" అని అడిగాడు.

"చిన్నప్పటి నుండి కన్నిస్తుందండీ! ఇప్పుడు మూడు సంవత్సరముల నుండి నెలకొకసారైనా కన్నిస్తూంటుందండీ!" అని అనంతయ్య సమాధానం చెప్పాడు.

పరీక్షచేయటం పూర్తిఅయిన తరువాత

"X-రే తీయటం అవసరం. అది వచ్చింతరువాతగాని ఏవిషయం చెప్పలేను" అని రఘుతోచెప్పి డాక్టర్ శేఖర్ ఇంకోవార్డులోకివెళ్ళిపోయాడు.

"ఏమండి! డాక్టరుగారేమన్నారు?" ఆతురతగా లక్ష్మి రఘుని అడిగింది. రఘుకూడా చాలా నిదానంగా

"X-రే తీయాలట. అది వచ్చింతరువాతగాని ఏవిషయం తేలదు" అని అన్నాడు. ఏమీ తోచక లక్ష్మి కళ్ళనీళ్ళు కార్చటం మొదలెట్టింది.

"మీరు అనవసరంగా బాధపడకండి! మీకాన్నగారికి తప్పకుండా నయమవుతుంది" అని రఘు ఓదార్చాడు.

"మీకాన్నగారికి మాత్రం ఈవిషయం చెప్పకండి అని రఘు లక్ష్మితో చెప్పి వెళ్ళిపోయాడు.—

ఒకరోజున లక్ష్మికి ఉత్తరం వచ్చింది. అది ఆమెకు రఘు వ్రాసింది. "మీరు ఇవాళ పాయింత్రం టీచ్‌కి రావాలి." అనిమాత్రం అందులో ఉంది. లక్ష్మి హృదయంలో అనేక ఊహాగానాలు ప్రారంభమైనాయి. "ఎందుకు టీచ్‌కి రమ్మన్నారో!" తనలోతానే ప్రశ్నించుకుంది లక్ష్మి.—

టీచ్‌కని ఇద్దరు కార్లో బయలుదేరారు. ఎంతో చల్లటిగాలి అక్కడ ఉన్నంతసేపు సమస్త బాధలను మరచిపోయేట్లుచేసి, మనస్సుకు హాయికేకూరుస్తుంది ప్రకృతి. సముద్రపు తెరటాలను చూస్తూ ముందుకు పొగిపోతున్నారిద్దరు ప్రజాసమూహానికి దూరంగా ఒకచోట ఇసుకలో ఇద్దరు కూర్చున్నారు.

"ఏమండీ! ఇక్కడ వాతావరణం మనస్సును పులకరింపజేస్తుంది."

నిశ్శబ్దంగా ఉన్న వాతావరణాన్ని ఛేదిస్తూ రఘుతో అన్నది లక్ష్మి. వారిద్దరిమధ్య కొన్ని నిమిషాలు శాంతంగా గడిచాయి.

"ఏమండీ! మిమ్మలను నేను ప్రేమిస్తున్నాను."

ప్రశాంతంగాఉన్న వాతావరణాన్ని ఛేదిస్తూ అన్నాడు రఘు. లక్ష్మికూడా తలదించుకొని తన అంగీకారాన్ని తెల్పింది.

"లక్ష్మి! మనస్సువిప్పి మాట్లాడుకోటానికే నిన్ను ఇక్కడకు తీసుకొనివచ్చాను. ఇదివరకే చాలా కష్టసుఖాలకు ఇద్దరంగాబాధ్యులం. నువ్వుకూడా నాగురించి ఎటువంటి అనుమానాలున్నా నిర్భయంగా అడుగవచ్చు" అన్నాడు రఘు.

తమ తమ అనుమానాలను తీర్చుకున్న తరువాత, ఇద్దరు సంతోషంగా తాము కలుసుకోవటం జయప్రదమైనందుకు భగవంతుని ఆశీర్వదించమని వారు టాక్సీలో జయలుదేరి వెళ్ళిపోయారు.

* * *

అనంతయ్యకు X-రేతీశారు. ఆరోజున అనంతయ్యకు గుండెనొప్పి ఎక్కువైయింది. లక్ష్మి తన తండ్రి బాధనుచూసి తానేమీ చేయలేక పోయింది. ఆ రోజుల్లో అనంతయ్య కూడా ఉన్నాడు రఘు.

"రఘూ! మీ నాన్నగారిని ఇక్కడకు రమ్మను. నా కెందుకో భయంగాఉంది" అని రఘుని అడిగాడు అనంతయ్య. రఘు తన తండ్రికి వైర్ ఇవ్వటానికి వెళ్ళాడు.

"అమ్మా! లక్ష్మీ! నాగురించి నువ్వు బాధపడుతున్నావమ్మా. ఈ గుండెనొప్పి నాకెందుకో భయాన్ని కల్గిస్తుంది అని అనంతయ్య లక్ష్మితో అన్నారు.

"మీరు అనవసరంగా బాధపడకండి నాన్నగారూ! మీరునిద్రపొండి అలే తగ్గిపోతుంది."

లోపల ఎంత బాధ నమత విస్తున్నా బయటకు వ్యక్త పరచకుండా లక్ష్మి అనగలిగింది.

"నా నిద్రకేమిలేదానీ అమ్మాముందు నేను నిన్నొకటి అడుగుతాను చెప్పుతావామ్మా!"

అనిలక్ష్మినిఅడిగాడు అనంతయ్య.

"అడగండి నాన్నగారూ! సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తాను. ఏమి అడుగుతారో అన్న భయం లోపల ఉన్నా ధైర్యంగా అనగలిగింది లక్ష్మి.

"రఘుఅందమైనవాడు చదువుకున్నవాడు. అందులోనూ నా స్నేహితుని కుమారుడు. అతనంటే నీకిష్టమే కదమ్మా."

అని అడిగాడు అనంతయ్య సిగ్గుతో "నా కిష్టమే"అన్నది లక్ష్మి. అంతవరకు అంతరానికి అవధులులేవు.

"నా కింతకంటే సంతోషాలన్నవి అల్లిలని పిల్లవు. నిన్ను సంతోషపరచమేనాడు కావలసింది. రవినిజాగ్రత్తగా పెంచవలసిన బాధ్యత నీపై నేయున్నది"

అని లక్ష్మితో చెప్పి నిద్రకు ప్రయత్నించాడు అనంతయ్య.

డాక్టర్ శేఖర్ పరీక్ష నిమిత్తమై అనంతయ్య ఉన్న వార్డులోకి ప్రవేశించాడు. రఘు కూడా ఉన్నాడు.

"రండి డాక్టరుగారూ!"

అని రఘు డాక్టరుని అనంతయ్య బెడ్ దగ్గరకు తీసికొని వెళ్ళాడు. డాక్టర్ శేఖర్ అనంతయ్యను పరీక్షించటం పూర్తి అయిన తరువాత వెళ్ళి పూతూ" ఒకలంగ్ పూర్తిగా చెడిపోయింది. సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తాను " అని రఘుతో అన్నాడు.

వైర్ అందుకున్న రామచంద్రయ్య నాలుగురోజులు సెలవుపెట్టి విశాఖపట్నం బయలుదేరి వచ్చాడు. అక్కడి పరిస్థితి చూసేటప్పటికి రామచంద్రయ్యకు మతిపోయినంత పనైంది.

"రఘూ! అనంతయ్యగారివంగతి నీకే మనిపిస్తుంది." ఏమీతోచక రఘుని అడిగాడు రామచంద్రయ్య.

"నాన్నగారూ! చేతులు కాలింతరువాత ఆకులు పట్టుకొని ప్రయోజనం లేదు. అనంతయ్యగారి జబ్బుపూర్తిగా ముదిరిపోయింది. అందులోనూ ఒకలంగ్ పూర్తిగా దెబ్బతిన్నదట. డాక్టరుగారు అనుమానంగానే చెప్పారు."

అని రఘు అనంతయ్య పరిస్థితిని వివరంగా చెప్పాడు. పరిస్థితి విషమించినందుకు రామచంద్రయ్య మనస్సులో చాలా బాధపడ్డాడు. అనంతయ్యకు గుండెనొప్పి తీవ్రంగారావటంమూలాన నిద్రకు భంగం కలిగింది.

"అమ్మా! లక్ష్మీ! పీపెళ్ళి విషయం రామచంద్రయ్యతో పెచ్చరిస్తాను."

అని అనంతయ్య తన కుమార్తెతో చెప్పాడు. తన పెళ్ళివిషయం ప్రస్తావన తీసుకురావద్దని లక్ష్మి అనంతయ్యతో అన్నది. అనంతయ్య ఉండబట్టలేక ఒంటరిగా ఉన్న రామచంద్రయ్యతో

"రామచంద్రయ్యగారూ! వాకెలాగూ బ